## కామెడీ కథ

అప్పుడప్పుడే కొద్దిగా చీకటి పడుతోంది. టీ తాగుతూ క్యాంటీన్ బయట కూర్చొని వచ్చి పోయేవాళ్ళను గమనిస్తున్నాను. శెలవు రోజు కావడం వల్ల రోడ్డుపై పెద్దగా ట్రాఫిక్ లేదు. అందమైన అమ్మాయిలు అసలే కనపడడం లేదు.

భుజం మీద చెయ్యి పడితే వెనక్కు తిరిగి చూసాను. మురళిగాడు. ఫ్రెంచ్ గడ్డం. లాల్చీలో దర్శనమిచ్చాడు. వాడు నాకు ఇంటర్ నుంచి స్నేహితుడు.

'జాక్ ఆఫ్ ఆల్ మాస్టర్ ఆఫ్ నన్' అన్న సామెత వాడికి సరిగ్గా సరిపోతుంది. నెలకో రెండ్నెల్లకో ఓ హాబీ పెట్టుకుని సుడిగాలిలా వస్తాడు. మళ్ళీ వాడు కనపడేదాకా ఆరోజు వాడితో గడిపిన అనుభవం మర్చిపోలేము.

"ఈ గెటప్ ఏంట్రా" అన్నాను. వాడేదో కొత్తగా కనిపిస్తోందే అనుమానం వచ్చి.

నా ప్రశ్నకు సమాధానమివ్వకుండానే నన్ను బండెక్కించుకొని గేరు మార్చి ముందుకు వురికించాడు. కాస్సేపయిన తర్వాత నేను స్కూటర్ దిగిపోయే ఛాన్స్ లేనప్పుడు చల్లగా చెప్పాడు. "మనం ఇప్పుడో కవి సమ్మేళనానికి వెళ్తున్నాం" అని ఓ పది నిముషాల ప్రయాణం తర్వాత ఓ అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో బండి ఆపి నాలుగో ఫ్లోర్‌లోకి తీసుకెళ్ళాడు.

ఒక ఫ్లాట్ ముందు ఆగి తలుపు కొట్టాడు, మునివేళ్ళతో మెల్లగా. "బెల్ వుందిగా తలుపు కొడతావేం" అంటూ నేను బెల్ నొక్కబోతే వాడే ఆపి "తలుపు తీసే వుంటుంది ఎప్పుడు. లోపలికి వెళ్ళేముందు నాక్ చేసి వెళ్ళడం మర్యాద అని అలా కొట్టానంతే" అని తలుపు తీసి నన్ను లోపలికి తీసుకెళ్ళాడు.

గది మధ్యలో ఉన్న ఓ టీపాయ్‌పై మూడు కొవ్వొత్తులు వెలుగుతున్నాయి. తాగేసిన టీ కప్పులు పక్కనే ఉన్నాయి.

టీ పాయ్ చుట్టూ ఉన్న కుర్చీల్లో ఓ ముగ్గురు కూర్చొని వున్నారు. వారిలో ఏ ఒక్కరూ కూడా మమ్మల్ని పలకరించలేదు. వాళ్ళల్లో వాళ్ళు కూడా మాట్లాడుకోవడం లేదు. మమ్మల్ని చూసినా చూడనట్టే ఉండిపోయారు. ఎవరి ఆలోచనల్లో వాళ్ళు పడి శూన్యంలోకి చూస్తూ కూర్చున్నారు శిలా విగ్రహాల్లా. 'వీళ్ళంతా ఎందుకిలా ఉన్నారు? ఏమైనా పోట్లాట జరిగిందేమో' అనిపించింది నాకు. అదే మురళిగాడితో అంటే "నోర్ముయ్! అదేం కాదు. ఆ మూలగా ఉన్నాయన ఏదో కవిత చెప్పుంటాడు. వీళ్ళంతా తాదాత్మ్యంలో ఉన్నారిప్పుడు ఆ కవితలోని భావానికి" అన్నాడు.

ఆ కవిత చెప్పాడంటున్న పెద్దమనిషి తన లోకంలోంచి బయటకొచ్చి, "మురళీ నీ మిత్రుడ్ని నాకు పరిచయం చేయవూ" అడిగాడు గారంగా. ఆయన గొంతు పరమ అధ్వాన్నంగా ఆడవాళ్ళ గొంతులా ఉంది.

కానీ, మురళిగాడు నన్ను వాళ్ళకు పరిచయం చేయకుండా ముందు నాకు వాళ్ళని పరిచయం చేసాడు.

# కవి సమ్మేళనం

ఆ ఆడారి గొంతు కవి పేరు 'సన్నాసి' అంట. నలిగిపోయిన గళ్ళచొక్కా వేసుకుని సిగరెట్‌పై సిగరెట్ కాలుస్తున్న బట్టతల పేరు 'క్రాంతి'- విప్లవ రచయిత. ఇకపోతే మూడోవ్యక్తి స్త్రీవాద రచయిత్రి 'సముద్రం'. ఆ తర్వాత నన్ను వాళ్ళకి పరిచయం చేసాడు.

క్రాంతి సిగరెట్‌ను గది మూలకి విసిరేసి చేతుల్లో తల పెట్టుకొని తనలో తాను అనుకొంటున్నట్టుగా అన్నాడు "ఏదో యిందాకటి హైకూ యింకోసారి చెప్పు సన్నాసి"

సన్నాసి మళ్ళీ శూన్యంలోకి చూస్తూ చెప్పాడు.

'పిల్లి భౌ భౌ

కుక్క మ్యావ్ మ్యావ్

ఏదైతేనేం భావ ప్రకటనే కదా!'

ఇందాక మేం వచ్చేసరికి వీళ్ళంతా తన్మయత్వం చెందేలా చేసిన కవిత యిదా అని నాకు ఆశ్చర్యం వేసింది.

క్రాంతి తల విదిలిస్తూ చెప్పాడు. "మూడు ముక్కల్లో కమ్యూనిజం చెప్పావు గురూ! పిల్లి భౌ భౌ అని ఎందుకన కూడదు- కుక్కకి మాత్రమే భౌ భౌ మీద హక్కుందా? పిల్లి తన మ్యావ్ మ్యావ్‌ని కుక్కకిచ్చి, కుక్క భౌ భౌని తను తీసుకొంది. నాది, నీది అన్నది లేకుండా అందరివీ అన్నీ అన్న విషయాన్నీ, జంతువులలో కూడా బేధాలు ఎందుకు అన్న ఉదాత్తతని ఎంత బాగా వ్యక్తపరిచావో!" నాకు వారి నువురి మానసిక స్థితిపై డౌటొచ్చింది.

సన్నాసి నవ్వి మళ్ళీ గొణిగాడు.

'పిల్లి భౌ భౌ

కుక్క మ్యావ్ మ్యావ్

ఏదైతేనేం భావ ప్రకటనే కదా!'

మురళి వైపు చూసి "దీనికో బొమ్మ వేయురా మురళి" అంది సముద్రం అధికారయుతంగా.

మురళిగాడ్ని నేను గమనించనే లేదు ఈ హడావిడిలో. వాడు కుర్చీలో వెనక్కి వాలి మొహాన్ని వెర్రిగా పెట్టి పిచ్చి చూపులు చూస్తున్నవాడల్లా లేచి తన సంచీలో రంగులు తీసి చేతికొచ్చిన రంగులు రెండు కలిపి కాగితంపై యిష్టం వచ్చినట్టు గీసేసాడు కళ్ళు మూసుకొని.

కళ్ళు తెరచి తను గీసిన బొమ్మను చూసి అసంతృప్తిగా తల పంకించి ప్రక్కనున్న తాగేసిన టీ కప్పులో వేలు ముంచి, దాంతో కాగితంపై ఒక చిన్న మరక అంటించి సంతృప్తిగా తల పంకించి ఆ కాగితాన్ని సన్నాసికి యిచ్చాడు భక్తిప్రపత్తులతో.

మురళిగాడి వేషాలు చూస్తోంటే నాకు పొట్టచెక్కలయ్యేలా నవ్వొచ్చింది. వాళ్ళని వెర్రి వెధవల్ని చేసి వాడు నిజంగానే చిత్రకారుడైనట్టు పోజు కొడుతున్నాడు.

నాకు తెలిసినంతవరకూ వాడికి కోతిబొమ్మ కూడా రాదు. తిన్నగా ఒక గీత గీయడం రాదు.

సన్నాసి ఆ పిచ్చి కాగితాన్ని చూసి మురళి అరచేతిని వెనక్కు తిప్పి ముద్దు పెట్టుకొని చెప్పాడు.

'రంగు చెరగనీకు..

హంగు జారనీకు..

నీ..'అంటూ యింకా ఏదో చెప్పబోతోంటే సముద్రం అరిచింది. "అక్కడితో ఆపేయండి. మిగతాది పాఠకుడి ఊహకి వదిలేయండి" అని.

నాకు వాళ్ళని చూస్తే జాలేసింది. వాళ్ళ కవిత్వం చదివే పాఠకుల దుస్థితి ఊహించుకొంటోంటే నా కడుపు తరుక్కుపోయింది.

సముద్రం నావైపు చూసి అడిగింది "సాహిత్యం అంటే అభిమానం ఉందా?" అని.

నేను తల అడ్డంగా ఊపాను- ఇదే సాహిత్యం అయితే.. నేనే కాదు ఎవరూ అభిమానించరు అనుకొంటూ.ఎవరూ అడక్కుండానే సముద్రం మెల్లగా ఒక హిందీ పాట పాడింది. అంతా నిశ్శబ్దంగా వింటూ కూర్చున్నారు.కొంతసేపు నిశ్శబ్దం తర్వాత నలభై సంవత్సరాల పై వయస్కురాలైన సముద్రం స్వగతంలా చెప్పింది.


"అక్కలూ, మన అస్థిత్వాన్ని వెదుక్కోవాలి. మన అనుభూతుల్లోంచి వెదుక్కోవాలి. మానవీయ స్పర్శను గుండెకు అదుముకోవాలి. ఈ మగరాక్షసుల ఆధిపత్యాన్ని ప్రశ్నించాలి. మనం నడుం కట్టి వాళ్ళ నడుం వంచాలి. తరతరాల ఈ.." ఎందుకో అర్థాంతరంగా ఆగిపోయిందామె గుమ్మంలోకి చూసి.

గుమ్మం వైపు చూసాను నేను కూడా. ఒకాయన లోనికి వస్తున్నాడు.

అంతా లేచి నుంచొని అతన్ని ఆహ్వానించారు. కూర్చోడానికి కుర్చీ ఆఫర్ చేసారు. తిరిగి అంతా ఆసీనులయిన తర్వాత నా చెవిలో మురళి చెప్పాడు "అతడు ప్రముఖ 'ఓ టీవి' ఛానెల్‌లో గత మూడేళ్ళుగా వస్తున్న ఆస్థాన

షాజి

ష్టాలు-ఏడుపు బ్రతుకు ' సీరియల్ రచయిత 'వామన్'. వాళ్ళు ప్లాన్ స్తున్న కొత్త సీరియల్‌కు సముద్రాన్ని కథ రాయ వ ని



చాల్రోజు ల్నుంచి అడుగుతున్నాడు. హుశా అందుకే మళ్ళీ వచ్చి వుండొచ్చు"

"సముద్రం గారూ.. ..మీ..మీ.. 'చీకట్లో కౌగిళ్ళు' నవల.." అని చెప్పి మళ్ళీ ంత నిశ్శబ్దం తర్వాత "బుర దలో హృదయం కవితాస పుటి చదివాను. అద్భుతం" అన్నాడు.

"అదేమిటి? అలా ఒ పదాన్ని రెండుసార్లు చెప్తు న్నాడు. చూస్తోంటే నత్తి ఉ ట్టు కూడా ఏంలేదు. కొంప దీసి కవితాసంకలనం పేరు ర్తులేదా ఏంటి.. అంతసేపు అలా ఆగిపోయాడు మా డకుండా" అన్నాను ముర ళితో.

వాడు నావైపు చిరాగ్గా ూసి "నీ మొహం అయన సీరియల్స్ అన్ని పాత్రలు ులానే ఒకే పదాన్ని రెండు, మూడుసార్లు అన్న తర్వా ే యింకో పదం మాట్లాడ తాయి. అది అతని స్టయి ్. ఆంధ్రదేశంలో అందరికీ తెలును ఈ స్టయిల్. అ ానే మాట్లాడుతున్నప్పుడు అంతంత గేప్ ఇచ్చి మాట డడం టి.వి.సీరియల్స్ రాసి రాసి అలా అయిపోయా ు" అని చెప్పాడు విసు క్కొంటూ.

"అదేం స్టయిల్ వా బొంద స్టయిల్" అనుకొ న్నాను.ఈలోగా సముద్రం, మన్ పొగడ్తలకు నిరాడంబ రంగా చిర్నవ్వు నవ్వి "ఈ నవలకు పాఠకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇ త గొప్ప రెస్పాన్స్ ఈమధ్యలో ఏ నవలకూ రాలేదు. ఇ 'బురదలో హృదయం'కు అవార్డ్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నా అంది నావైపు అలవోకగా చూస్తూ.

ఆ చూపులో 'చూసా నేనెంత గొప్పదాన్నో!' అన్న ఫీలింగ్ కొట్టొచ్చినట్టు కనపడుతోంది.

"మీరు ఈ ఏడుపుగొట్టు సీరి యల్ తప్ప సామాజిక చైతన్యం ఉన్న సీరియల్స్ తీయరేం" అన్నాడు క్రాంతి ఆవేశంగా.

వామన్ నవ్వి "మేం పెట్టుబడిదారుడి వద్ద వున్నాం. అతడికి లాభాలు తేవడం మా ముఖ్యోద్దేశం. అలానే అనవసరమైన చైతన్యాలు తెచ్చి మేం కూర్చొన్న కొమ్మను మమ్మల్నే నరుక్కోమం టారా?" అన్నాడు.

మురళి మధ్యలో కల్పించుకుని "మీరీ మధ్య కొత్తగా ప్రవేశపెట్టిన 'వెర్రి వెంగళప్పలు' కార్యక్రమం చాలా బావుందండి" అన్నాడు.

వెర్రి వెంగళప్పలు కార్యక్రమం గురించి వామన్ అందరికీ వివరించాడు కళ్ళకు కట్టినట్టు.

ఆ కార్యక్రమంలో రోడ్డున పోయే అమాయక పౌరు లను ఆటకాయించి, ఇబ్బంది పెట్టి ఆనక అది టి.వి ప్రోగ్రామ్ అని చెప్తారు. ఆ తర్వాత చివర్లో వీళ్ళు 'వెర్రి' అని అరిస్తే, ఆ బాధితులు అవమానాన్ని దిగమింగుకొని రెండు వేళ్ళతో విక్టరీ సైన్ చూపిస్తూ 'వెంగళప్పలం' అని అంటారు. మరి ఈ ప్రోగ్రామ్ మా వెధవకి ఎలా నచ్చిందో అర్థం కాలేదు."మమ్మల్ని వాజమ్మలు చేసేందుకా మీ యీ కార్యక్రమాలు" కోపంగా అన్నాడు క్రాంతి మళ్ళీ.

వామన్ యిదేం విననట్టుగా క్రాంతిని చూస్తూ "మా ఛానెల్‌కి మీరు మంచి కార్యక్రమాలు రాయాలి. మీ ప్రతి భను మేం ఉపయోగించుకోవాలనుకుంటున్నాం" అన్నాడు. క్రాంతి ఆనందంగా నవ్వుతూ అలానే అన్న ట్టుగా తలూపాడు.

ఇదంతా చూస్తోంటే నాకు చిర్రెత్తుకొచ్చింది. మురళి గాడు నా మొహంలోని మారుతున్న ఫీలింగ్స్ గమనించిన ట్టున్నాడు. అందుకే నావైపన్నా చూడకుండా వాళ్ళ సంభా షణని అవసరమైనదానికన్నా ఎక్కువ ఏ నట్టు నటించాడు.

తననెవరూ పట్టించుకోకుండా తమ త రాల్లో పడి మాట్లాడుకుంటున్నారని ఉక్రో ట్టుంది సన్నాసికి.

నేనూ వున్నానంటూ గట్టిగా శబ్ద అవులించాడు.

అయినా ఎవరూ ప కే లేదు.

నన్ను చూసి చిర్నవ్వు నవ్వి కి తన గొంతు సవరించుకొని ఏదో క అనుకుంటా చెప్పబోయాడు.



నాకు చిర్రెత్తుకొచ్చి "నోర్ముయ్" అన్నట్టు వచ్చేలా ఉరిమి చూసాను. కళ్ళతోనే కసిరేను డేలా! అంత పెద్దమనిషి ఈ అసాధారణ స్పందనకి ఆ చకితుడై బిక్కచచ్చిపోయాడు.

దీంతో నాలో ఉత్సాహం పెల్లుబికింది. ఇక మిగతా ళ్లకు కూడా బుద్ధి చెప్పాలని కుర్చీ వాళ్ల దగ్గరకు లాగి వాళ్లనే చూస్తూ కూర్చున్నాను అవకాశం కోసం.

ఇదంతా గమనిస్తున్న మురళిగాడు అంద శెలవు తీసుకొని నన్ను బరబరా బయటకు లాక్కొచ్చే నేను రానంటున్నా వినకుండా.

మళ్లీ కవి సమ్మేళనం ఎప్పుడు జరుగుతుం ఎప్పుడు వాళ్లను కలిసి కసితీరా చీవాట్లు వేద్దా ఎదురుచూస్తున్నాను. కాని, మురళిగాడు ఈ వేషం కంటిన్యూ చేస్తున్నాడో లేదో, విసుగొచ్చి ఈ పట్టుకొని శిల్పులతో సహజీవనం చేస్తున్నాడో తె మరి. *